సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way

బతుకమ్మ కుంటపై స్పెషల్ ఫోకస్

- పనులు స్పీడప్ చేయాలని కలెక్టర్ ఆదేశాలు

2 లో

సంపుటి : 02 | సంచిక : 122 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం | 05.09.2025

స్వామీ.. ఆరగించు

గణపతికి 516 ప్రసాదాలు

జనగామ జిల్లా వ్యాప్తంగా గణపతి నవరాత్రులు ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. భక్తులు స్వామివారికి తొమ్మిది రోజులుగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఇక జిల్లాలోని పాలకుర్తి మండల కేంద్రం రాజీవ్ చౌరస్తాలోని గజానన ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలోని గణపతికి 516 రకాల నైవేద్యాలను సర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

మహిళా సంక్షేమమే సర్కారు ధ్యేయం

- వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య

3

మహిళా సంక్షేమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనిచేస్తుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్‌ను ఆమె ప్రారంభించి మాట్లాడారు.

జనగామ ప్రజలను కాపాడుకుంటా..

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

4

జనగామ నియోజకర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జనగామ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం వివిధ మండలాల చెందిన 43 లబ్ధిదారులకు రూ.13 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల ఎమ్మెల్యే అందజేశారు.

విద్యార్థినులకు 172 సైకిళ్ల పంపిణీ

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : భీమదేవరపల్లి మండలంలోని గట్ల నర్సింగపూర్ హైస్కూల్‌లో 57 సైకిళ్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమం నిర్వహించారు. మండల విద్యాధికారి సునీత రాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమక్షంలో విద్యార్థులకు సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీ రామోజు శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు కృషి చేసి ఉన్నత స్థానాలను సాధించి భవిష్యత్తులో బండి సంజయ్ కి గర్వకారణంగా నిలవాలని ఆకాంక్షించారు. ఎంఈఓ సునీత రాణి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయాలు దేశ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువస్తున్నాయని, బండి సంజయ్ ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నారని తెలిపారు. పిల్లలు కష్టపడి చదివితేనే మంచి భవిష్యత్తు సాధ్యమని తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సభ్యుడు పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, పొలానేని సుధాకర్ రావు, శక్తికేంద్ర ఇన్‌ఛార్జి మొలుగు సంపత్, అలాగే దొంగల వేణు, సిద్ధమల్ల రమేష్, బోసగిరి రాంబాబు, మొండెడ్ల ఉదయ్, వైకుంఠం, పాపారావు, టీచర్ రమేష్, అలుగు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

- **బతుకమ్మ కుంటను అందంగా తీర్చిదిద్దాలి**
- **జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా**

జనగామ, మన చౌరాస్తా : బతుకమ్మ కుంట పనుల్లో వేగం పెంచాలని జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా అన్నారు. గురువారం బతుకమ్మ కుంట అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్ కుమార్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బతుకమ్మ కుంటలో అందమైన రంగులతో ఏర్పాటు చేసిన గ్రిల్స్ ను, సందర్శకులకు ఏర్పాటు చేసిన బెంచ్ లను పరిశీలించారు. వాకింగ్ ట్రాక్ పనులు త్వరితగతన పూర్తి చేయాలన్నారు. వాచ్ టవర్స్, ఐ లవ్ జనగామ బ్యూటిఫికేషన్ పనులను పరిశీలిస్తూ చూపరులకు ఆకర్షణీయంగా కనిపించాలన్నారు. చిల్డ్రన్ పార్క్ ను సందర్శిస్తూ పనులను వేగవంతంగా చేపట్టాలని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. లైటింగ్ పనులను పరిశీలిస్తూ సంతృప్తి వ్యక్తం చేశారు. పార్కులో ఏర్పాటు చేయనున్న మొక్కలపై సంబంధిత ఉద్యాన శాఖ అధికారితో మాట్లాడుతూ ఎర్ర మట్టి పోయించాలని అనంతరం మొక్కలు నాటింపచేయాలన్నారు. నీటి శుభ్రతను పరిశీలిస్తూ తీసుకోవలసిన చర్యలను ఇంజనీరింగ్ అధికారులతో చర్చించారు. కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రావు, ఉద్యాన శాఖ అధికారి శ్రీధర్ తదితరులు ఉన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించాలి

అనంతరం ప్రొహిబిషన్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం కార్యక్రమం చేపట్టగా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పింకేష్‌కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాదని రక్షణ బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటాలని, అది కుటుంబంలో అలవాటుగా మార్చుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి అనిత, ఎక్సైజ్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విలాస్ నగర్‌లో కుంకుమార్చన

జనగామ, మన చౌరాస్తా : జనగామ జిల్లా కేంద్రంలోని విలాస్ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త శ్రావణి ఆధ్వర్యంలో మహిళలు కుంకుమార్చనలు ఘనంగా నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో మహిళలు భాగ్య , నాగలక్ష్మి కల్పన పద్మ, మాధవీ, మమత, కమల స్వరూప, మంజుల, లలిత, కవిత, శారద, సరిత, పావని, కళావతి, శ్రీలత పాల్గొన్నారు.

పంచాయతీ ఎన్నికలు నిర్వహించండి : బొల్లంపల్లి

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : ఈ నెలలోనే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని అంబేద్కర్ సంఘం మండల కన్వీనర్ బొల్లంపల్లి రాజు అన్నారు. బీసీ 42 శాతం రిజర్వేషన్ ఇప్పట్లో సాధ్యపటేలా లేదు కాబట్టి దానిని వాయిదా వేసి తక్షణమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యేక అధికారుల పాలనలో పంచాయతీల్లో అభివృద్ధి కుంటుపడిందని దానిద్వారా త్రాగునీరుకు పారిశుద్ధ విషయంలో ప్రజలు ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఎన్నికల సంఘం తక్షణమే పంచాయతీ ఎన్నికలు నిర్వహించేలా ఆదేశాలు జారీచేసి గ్రామాల అభివృద్ధికి కేంద్ర రాష్ట్ర నిధులు వచ్చే విధంగా తోడ్పాటు అందించాలని ఆయన కోరారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

మహదేవపూర్, మన చౌరాస్తా : సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ బాలుర మహాదేవపూర్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను పూల మాలలు, శాలువాలతో సత్కరించి ఉపాధ్యాయుల గొప్పతనాన్ని కొనియాడారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.అనిల్ కుమార్, ఉపాధ్యాయులు రాజిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, రాజయ్య, దేవేందర్ రెడ్డి, రమేష్, లచ్చయ్య, అనిల్ కుమార్, సమ్మయ్య, షాజహా, అనిత, కవిత, కిరణ్ కుమార్, కోటేశ్వర్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యంతో ఎరువుల కొరత : బీఆర్ఎస్

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : రైతుల సమస్యల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చూపుతూ ఎరువుల కొరతను సృష్టించిందని బిఆర్ఎస్ యువజన విభాగం మండల ఇంచార్జ్ అడ్వకేట్ తాళ్లపల్లి కుమార్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తొమ్మిది సంవత్సరాల పాటు బీఆర్ఎస్ పాలనలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాగు నీటి వనరుల అభివృద్ధి జరిగిందని గుర్తుచేశారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులు ఇబ్బందుల్లో కూరుకుపోయారని మండిపడ్డారు. కాలేశ్వరం ప్రాజెక్టుపై అసత్య ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదారి పట్టించడం తప్ప, రైతుల కోసం ఒక్క అడుగు కూడా వేయలేదని ఆయన ఎద్దేవా చేశారు. 'సాగునీరు సముద్రంలో వృథాగా కలుస్తుంటే కూడా చూడని కాంగ్రెస్ రైతులకు శత్రువుగా మారింది. బీఆర్ఎస్ మాత్రమే నిజమైన రైతు రక్షకుడు' అని తాళ్లపల్లి కుమార్ స్పష్టం చేశారు.

ప్రజెంటేషన్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం

చేర్యాల, మన చౌరాస్తా : చేర్యాల మండల కేంద్రంలో ప్రజెంటేషన్ పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల మేనేజర్ ధాన్య జోసెఫ్, ప్రిన్సిపల్ సిస్టర్ జ్యోతి, నర్సరీ స్కూల్ ప్రిన్సిపల్ జోలి జార్జ్, ఫాదర్ దిలీప్ పాల్గొని రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి సత్కరించారు అనంతరం వారు మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శంగా తీసుకొని ఉత్తమ ఉపాధ్యాయులుగా పేరు తెచ్చుకోవాలని, సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదని, నిరంతరం విద్యార్థులకు మార్గదర్శకంగా ఉంటూ వారిని.ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. ఉపాధ్యాయులకు బహుమతులు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా సంక్షేమే ధ్యేయం

- ఎంపీ కడియం కావ్య
- స్టేషన్‌ఘన్‌పూర్లో వనిత టీ స్టాల్ ప్రారంభం

స్టేషన్ ఘన్‌పూర్, మన చౌరాస్తా : మహిళా సంక్షేమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పనిచేస్తుందని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ఆవరణలో ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఏర్పాటు చేసిన వనిత టీ స్టాల్ ను మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వనిత టీ స్టాల్ ప్రారంభించిన రాజమ్మను ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్ అభినందించారు. అందరికి రుచికరమైన టీ అందించి ప్రజల మన్ననలు పొంది ఆర్థికంగా అభివృద్ధి చెందడంతో పాటు తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ కావ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా కోటి మంది మహిళలను కోటిశ్వరులను చేయాలనే సంకల్పంతో పని చేస్తోందని తెలిపారు. మహిళా సాధికారతలో భాగంగా డ్వాక్రా సంఘాలకు బ్యాంక్ లింకేజి, వడ్డీ లేని రుణాలు అందించడం, మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్ లు, సోలార్ ప్లాంట్లు, పౌల్ట్రీ, డైరీ ఫామ్ లు, రైస్ మిల్లులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి, భద్రతకు, ఆర్థిక సావలంబనకు పెద్ద పీట వేస్తుందని వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని, తోటి మహిళలకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. కార్యక్రమంలో ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఆర్డీవో మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, ఎంపీడీవో, మహిళా సంఘాల నాయకులు, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

యూరియా కొరతపై రైతుల ఆగ్రహం

- హుస్నాబాద్‌లో మంత్రి పొన్నం క్యాంపు ఆఫీస్ ముట్టడి

హుస్నాబాద్, మన చౌరాస్తా : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో యూరియా ఎరువుల కొరత తీవ్ర ఆందోళన రేపుతోంది. పంట సాగు కీలక దశకు చేరుకున్న ఈ సమయంలో రైతులు అవసరమైన ఎరువులు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పెద్ద సంఖ్యలో రైతులు మంత్రి పొన్నం ప్రభాకర్ క్యాంపు కార్యాలయం వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన రైతులు నినాదాలు చేస్తూ యూరియా కొరతను వెంటనే తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటలు ఎండిపోతున్నాయని, ఎరువులు అందక సాగు పనులు నిలిచిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు కార్యాలయం ముందు బైఠాయించి సమస్య పరిష్కారం కోసం పట్టుబట్టారు. ఈ ఆందోళనను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా, రైతులు, పోలీసులు మధ్య తోపులాట జరిగింది. ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. కార్యాలయం ఎదుట రైతులు కొంతసేపు ధర్నా కొనసాగించారు. రైతులు మాట్లాడుతూ 'ఎరువులు లేక పంటలు నష్టపోతున్నాయి. వర్షాలు సక్రమంగా పడ్డా, ఎరువులు అందక మా కష్టం వృథా అవుతోంది. వెంటనే సరఫరా చేయకపోతే మరింత తీవ్ర ఆందోళన చేస్తాం..' అని హెచ్చరించారు. ఇక ఈ ఘటనపై స్థానిక ప్రజలు కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పంటలపై ఆధారపడి జీవనం సాగించే రైతులు ఇలాంటి పరిస్థితులను ఎదుర్కోవడం దురదృష్టకరమని అభిప్రాయపడ్డారు.

12 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకుని మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల నుండి 12 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు మండల విద్యాధికారి ఎం సునీత రాణి తెలిపారు. గురువారం విద్యా వనరుల కార్యాలయంలో 12 ఉంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. ముల్కనూర్ మోడల్ పాఠశాల నుండి టీజీటీ తెలుగు అన్వర్ పాషా, టీజీటీ సైన్స్ ఆర్ సునీత, టిజిటి ఫిజికల్ సైన్స్ పి సుమలత లతో పాటు 9మంది ఉపాధ్యాయులు అవార్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరేశం వివిధ పాఠశాలల హెచ్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్న దేవాలయంలో అన్నదానం

కొమురవెల్లి, మన చౌరాస్తా : గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానంలో గురువారం భక్తులు, గ్రామ ప్రజలకు దేవస్థానం తరపున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో చివరి రోజు కావడంతో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆలయ వర్గాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీడీఓకి సన్మానం

బచ్చన్నపేట, మన చౌరాస్తా : బచ్చన్నపేటలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ మమత బాయిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో వెంకటరెడ్డి, దొంతుల చంద్రమౌళి, పెండెం నగేష్, మండల పార్టీ ప్రెసిడెంట్ బంగారు మహేష్, జలందర్, పెద్ద పల్లి కేసయ్య, పదిగెల సాయి, సుదర్శనరాజు, శేఖర్ గణేష్, కంటె బాలరాజు, పురాణం రాంబాబు, జంగిళ్ల కిషన్ పాల్గొన్నారు.

అంబేద్కర్ ను అవమానించిన వారిపై చర్యలు తీసుకోవాలి

హనుమకొండ, మన చౌరాస్తా : భారతరత్న అంబేద్కర్ ను అవమానించిన ప్రెస్ క్లబ్ భద్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే 143 నేతలు కోరారు. ఈ మేరకు గురవారం వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. సీపీని కలిసిన వారిలో రాష్ట్ర ఉపా ధ్యక్షులు బి. ఆర్ లెనిన్, హన్మ కొండ వరంగల్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాస్కపురి సుధాకర్, కోరుకొప్పుల నరేందర్, అర్షం రాజ్ కుమార్, వాంకే శ్రీనివాస్, టెంజూ నేతలు బూరం ప్రశాంత్ , టి.వేణు, నవణీత్, నీలం శివ, యూనియన్ నేతలు పెరుమాండ్ల వెంకట్, తుమ్మ శ్రీధర్ రెడ్డి, అనిల్, అశోక్, దొంతు నవీన్, సతీష్, కిషోర్, గోకరాపు శ్యామ్, బొడిగే శ్రీను, దొమ్మటి శ్రీకాంత్, తిరుమల్, వంశీ ఉన్నారు.

'జనగామ తపన' కవితా సంకలనం ఆవిష్కరణ

జనగామ, మన చౌరాస్తా : జనగామ జిల్లా కవుల కలాల నుంచి జాలువారిన సాహిత్యాన్ని ఒక దగ్గర చేర్చి ముద్రించిన 'జనగామ తపన' కవితా సంకలనం హైదరాబాద్ లో గురువారం ఆవిష్కరించారు. ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ఇంగ్లీష్ ప్రొఫెసర్, అంతర్జాతీయ యోగా గురువు, సాధకులు, రచయిత దివంగత డాక్టర్ ప్రో తాటికొండ వెంకటరాజయ్య సంపాదకత్వంలో వెలువడిన జిల్లా ఈ కవితా సంకలనం ఆయన సంస్మరణ సభలో ఆవిష్కరించి ఘనంగా అక్షర నివాళులు అర్పించారు. తత్వవేత్త బిఎస్ రాములు, జస్టిస్ చంద్రకుమార్,డాక్టర్ మసన చెనప్ప, వెంకటరాజయ్య సతీమణి కరుణరాణి, కుమారులు డాక్టర్ అరవింద్, సందేష్,కుమార్తె శ్వేత ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంకలనం సహా సంపాదకులు డాక్టర్ యడవల్లి సైదులు, జనగామ జిల్లా కవులు కళాకారుల ఐక్యవేదిక బాధ్యులు జి.కృష్ణ, అయిలా సోమనర్సింహా చారి, పెట్లోజు సోమేశ్వరాచారి, లగిశెట్టి ప్రభాకర్, పొట్టబత్తిని భాస్కర్, గుండె కనకయ్య, చిలుమోజు సాయికిరణ్, గడ్డం మనోజ్ మాన్యం భుజేందర్,డాక్టర్ వేముల సదానందం, తాళ్లపల్లి లక్ష్మణ్ గౌడ్, రంగరాజు ప్రసాద్,కొట్టె శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

మన చౌరాస్తా
The Complete News way
05.09.2025 శుక్రవారం
Mana Chourasta

జనగామ నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

జనగామ, మన చౌరాస్తా : జనగామ నియోజకర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జనగామ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం వివిధ మండలాల చెందిన 43 లబ్ధిదారులకు రూ.13 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కుల ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం ఆరోగ్య జనగామగా ఉండాలని ఆకాంక్షించారు. నియోజకవర్గ ప్రజలకు ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేనున్నానని భరోసా ఇచ్చారు. తన నీలిమ ఆసుపత్రిలో నాలుగేళ్లుగా లక్షమంది నియోజకవర్గ ప్రజలకు వైద్యం అందించినట్లు తెలిపారు. ఆసుపత్రిలో పూర్తి ఉచితంగా కన్సల్టేషన్, అవసరమైన వారికి శాస్త్ర చికిత్సలు కూడా పూర్తి ఉచితంగానే చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, బీఆర్ఎస్ నేతలు ఉడుగుల కిష్టయ్య, ఉల్లెంగుల సందీప్, ఉల్లెంగుల నర్సింహులు, వాంకుడోతు అనిత, మామిడాల రాజు, తిప్పారపు విజయ్ పాల్గొన్నారు.

పల్లాను కలిసిన 'గో గ్రీన్' ప్రతినిధులు

జనగామ, మన చౌరాస్తా : గో గ్రీన్ జనగామ ఫౌండేషన్ స్థాపకులు పంతం సాయి ప్రసాద్, చింతకింది అజయ్ కుమార్ జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఫౌండేషన్ చేపడుతున్న గో గ్రీన్ కార్యక్రమం గురించి వివరణాత్మకంగా తెలిపారు. రాబోయే రోజుల్లో 500 మొక్కల నాటకం కార్యక్రమంలో పాల్గొనాల్సిందిగా ఎమ్మెల్యేను ఆహ్వానించారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు ఉడుగుల కిష్టయ్య, బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి ఉడుగుల నర్సింహులు ఉన్నారు.

సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు

చేర్యాల, మన చౌరాస్తా : భూమికోసం భుక్తికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం, దున్నేవానికే భూమి కావాలని దొరలు, భూస్వాములు, రజాకర్ల దోపిడీ పీడనకు వ్యతిరేకంగా పోరాడిన వారసులు కమ్యూనిస్టులని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఎండి. అబ్బాస్ అన్నారు. గురువారం భద్రకాళి పంక్షన్ హాల్ లో చేర్యాల పట్టణం, రూరల్ మండలం, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల చేర్యాల ప్రాంతీయ కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి. ఈ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎండి అబ్బాస్ 'కమ్యూనిస్టు ఉద్యమ విశిష్టత పార్టీ నిర్మాణం' అనే అంశంపై మాట్లాడారు. సమాజంలో దోపిడీకి గురవుతున్న కష్టజీవులకు అండగా ఉండేది ఎర్రజెండా మాత్రమేనని, ప్రపంచ చరిత్రలో ఏ దేశంలో కానీ కష్టజీవుల పక్షాన నిలిచింది అనేక దేశాలలో విముక్తి చేసింది ఎర్రజెండా మాత్రమేనని

అన్నారు. ప్రజా సమస్యలు ఎక్కడ ఉంటే అక్కడ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతున్నది కమ్యూనిస్టులేనని అన్నారు. రాష్ట్రంలో యూరియా కొరత తీవ్రంగా ఉందని, సిద్దిపేట జిల్లాలో కూడా 26 మండలాలలో యూరియా దొరకక రైతాంగం ఎరువుల దుకాణాల ముందు బారులు తీరి రాత్రి అనకా పగలనకా యూరియా బస్తాల కోసం నానా యాతనలు పడుతున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్, రైతు పక్షపాతినని చెప్పుకుంటున్న కేంద్రంలోని బిజెపి పాలకులకు రైతాంగం పడుతున్న ఇబ్బందులు కనపడతలేవా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో, సిపిఎం సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ , బద్దిపడగ కృష్ణారెడ్డి, కుమార్, తాడూరి రవీందర్, మద్దూరు మండల కార్యదర్శి షఫీ ,దాసరి ప్రశాంత్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, నాయకులు ఇప్పకాయల శోభ, తేలు ఇస్తారీ, పోలోజు శ్రీహరి, తుప్పతి రాజు,బోయినీ మల్లేశం, ముస్త్యాల ప్రభాకర్, ఆముదాల రంజిత్ రెడ్డి, గొర్రె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై స్పెషల్ డ్రైవ్

కొమురవెల్లి, మన చౌరాస్తా : అంటువ్యాధుల బారిన పడకుండా కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఈవో వెంకటేష్ ఆదేశాల మేరకు గురువారం ఆలయ పరిసర ప్రాంతాల వద్ద స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సూపరిండెంటెంట్ సిరిగిరి శ్రీరాములు, దేవాలయ శానిటేషన్ ఇంచార్జ్, గ్రామపంచాయతీ కార్యదర్శి సిబ్బంది ఆధ్వర్యంలో దేవస్థాన వసతి గదుల వద్ద చెత్త చెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా గ్రామ కార్యదర్శి హరి ప్రసాద్ మాట్లాడుతూ దుకాణాదారులు చెత్తను వ్యర్థ పదార్థాలను టీటీడీ కాంపౌండ్ వాల్, పార్కింగ్ స్థలాలలో వేస్తున్నారని చెత్త ట్రాక్టర్ లోనే వేయాలని సూచించారు. ఎవరైనా ఖాళీ ప్లాట్లలో వేస్తే కట్టిన చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఒకవేళ చెత్త బహిరంగ ప్రదేశాలలో వేస్తే చర్యలు తీసుకుంటామని దుకాణాలు సీజ్ చేసేందుకు కూడా వెనకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

రాజిరెడ్డి మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

బచ్చన్నపేట, మన చౌరాస్తా : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మూల రాజిరెడ్డి మృతి పార్టీకి తీరని లోటని పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి అన్నారు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న రాజిరెడ్డి బుధవారం కన్నుమూశారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నేతలు శ్రీనివాస్ రెడ్డి, బాల్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

బండి సంజయ్ పేరిట పూజలు

భీమదేవరపల్లి, మన చౌరాస్తా : అష్టాదశ శక్తి పీఠాలలో ఒకటైన కామాఖ్య అమ్మవారిని బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార స్వామి గౌడ్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. దర్శనం అనంతరం అమ్మవారి కండువా, ప్రసాదాన్ని తెచ్చి కరీంనగర్‌లో బండి సంజయ్ కుమార్ కు అందజేశారు.